శరత్ అనంత రావు జోషి గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం శరత్ అనంతరావు జోషి గారి జననము, 3 సెప్టెంబర్ 1935 రోజున మరణము 12 డిసెంబర్ 2015 ప్రముఖ రైతు నాయకుడు షికారి సంఘటన వ్యవస్థాపక నేత ఈయన స్వతంత్ర భారత పక్ష పార్టీ వ్యవస్థాపకుడు గొప్ప పరిశోధకులు కూడా ఆయన జోషి 2004 నుండి 2010 జనవరి వరకు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నాడు సభ్యునిగా ఉన్న ఆ కాలంలో అతను 16 స్థాయి సంఘాలలో సభ్యులుగా పనిచేశాడు 1958 నుండి 1968 వరకు మధ్యకాలంలో ఇండియన్ పోస్టల్ సర్వీస్ లో పనిచేసిన జోషి పెన్కోడ్ వ్యవస్థకు పునాది వేశాడు తరువాత కాలంలో అది తపాల వ్యవస్థని సమూలంగా మార్చివేసింది 1980లో ఉల్లి రైతుల ఆందోళనతో అతను వెలుగులోకి వచ్చాడు అతను రాజ్యసభ సభ్యునిగా ఉన్న కాలంలో మహిళలకు 33% కల్పించే మహిళా బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేశాడు అతను ప్రపంచ వ్యవసాయ పురం డబ్ల్యూ ఏ ఎఫ్ సలహా బోర్డులో సభ్యులుగా ఉన్నాడు అతను శత్కారి సంఘటన అనే రైతు సంఘానికి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈ సమస్త రైతుల సంక్షేమం కోసం మార్కెటింగ్ టెక్నాలజీని ఉపయోగించుకునేందుకు స్థాపించిన నాన్ పొలిటికల్ సంస్థ శరత్ అనంతరావు జోషి జననము, 3 సెప్టెంబర్ 1935 జన్మస్థలము సతారా భారతదేశము మరణము 12 డిసెంబర్ 2015 వయస్సు 80 సంవత్సరములు జాతీయత భారతీయుడు వృత్తి రాజకీయ నాయకులు రచయిత బ్యూరోక్రాక్ట్ పేరు పడ్డది షట్కారి సంఘటన రైతు ఉద్యమం బాల్య జీవితం విద్య ఆయన, 3 సెప్టెంబర్ 1935 రోజున మహారాష్ట్రలోని సతారాలో అనంతనారాయణ 1905 నుండి 1970 వరకు ఇందిరాబాయి 1910 నుండి 1992 వరకు దంపతులకు జన్మనిచ్చారు అతను 1957లో బొంబాయిలోని సైడ్ డింహం కళాశాలలో కామర్స్ విభాగంలో మాస్టర్స్ డిగ్రీని పూర్తి చేశాడు 1974లో ఎన్ ఫార్మాటిక్స్ లో డిప్లమా చేశాడు ఆయన సీఈ రాండిల్ గోల్డ్ మెడల్ 1955లో అందుకున్నాడు నీటిపారుదల ప్రయోజనాల గణనకు గాను ఫ్యూర్ శెట్టి పురస్కారం పొందాడు అతను 1957 నుండి 1958 మధ్య పూర్ణా విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్రం గణాంకశాస్త్ర అధ్యాపకునిగా పనిచేసినాడు 1958 నుండి 1968 వరకు మధ్య ఐపీఎస్ ఇండియన్ పోస్టల్ సర్వీస్ క్లాస్ 1 లో పనిచేశాడు 1968 నుండి 1977 మధ్యకాలంలో అతను అంతర్జాతీయ వృత్తిలో ఇంటర్నేషనల్ బ్యూరో యు పి యు బేర్ ను స్విజర్లాండ్ చీఫ్ ఆఫ్ ఇన్ ఫార్మాటిక్స్ సర్వీసులు ఉన్నవి శ్వేతకరి సంఘటన స్థాపనకు ముందు ఐక్యరాజ్యసమితి అధికారిగా పని చేసినాడు రైతు ఉద్యమాలు అతను మహారాష్ట్రలోని రైతు సమస్త అయినా షికారి సంఘటన వ్యవస్థాపకుడు అతను భారత దేశంలో వ్యవసాయ సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళనకు నాయకత్వం వహించాడు వాటిలో చాలా ఆందోళనలు రైతులకు ఇచ్చే ధరల సమస్యలపై ఉన్నాయి అతను 14 రాష్ట్రాలైన మహారాష్ట్ర కర్ణాటక గుజరాత్ రాజస్థాన్ పంజాబ్ హర్యానా హిమాచల్ ప్రదేశ్ మధ్యప్రదేశ్ బీహార్ ఉత్తరప్రదేశ్ ఒరిస్సా ఆంధ్రప్రదేశ్ తమిళనాడు కేరళకు చెందిన సోదర సంస్థలతో కూడిన కిసాన్ కోఆర్డినేటర్ కమిటీ వ్యవస్థాపక నాయకునిగా తన సేవలను అందించాడు దేశీయ మార్కెట్లలో ఉల్లిపాయలు చెరుకు పొగాకు పాలు వరి పత్తి విద్యుత్ సుంకాల పెంపుకు వ్యతిరేకంగా గ్రామీణ అప్పులను రద్దు చేయడానికి రాష్ట్ర డంపింగ్ కు వ్యతిరేకంగా మహారాష్ట్ర కర్ణాటక గుజరాత్ పంజాబ్ హర్యానా రాష్ట్రాలలో అనేక ఆందోళన కు దారి తీసింది టైమ్స్ ఆఫ్ ఇండియా బిజినెస్ ఇండియా లోక్ మార్ట్ మొదలైన దినపత్రికలకు కాలమిస్ట్ గా పని చేశాడు వ్యవసాయ సమస్యలపై పుస్తకాలను కూడా రచించాడు శత్కారి మహిళ ఆగాది శరత్ జోషి గ్రామీణ మహిళల అతిపెద్ద సమస్య చిట్కారి మహిళా అఘాధి వ్యవస్థాపకుడు శతకరీ మహిళ అగాది ఎస్ఎం ఏ మహిళల ఆస్తి హక్కుల కోసం చేసిన కృషికి మహిళలు సంబురాలు జరుపుకున్నారు ముఖ్యంగా లక్షలాది గ్రామీణ గృహిణులకు భూమి పట్టాలను ఇచ్చిన లక్ష్మీ ముక్తి కార్యక్రమం కోసం ఈ సంబరాలు జరుపుకున్నారు వ్యవసాయానికి ప్రత్యేక ఆర్థిక మండలాలు భారతదేశ తులనాత్మక ప్రయోజనం ముఖ్యంగా సేంద్రియ వ్యవసాయం సుగంధ ఔషధ మొక్కలు హైబ్రిడ్ విత్తనాల తయారీ ఉద్యానవన రంగాలలో శరత్ జోషి సే జూ లను ఏర్పాటు చేయడానికి సమర్థించాడు సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల కోసం విశ్వసనీయం ధ్రువీకరణ ఏజెన్సీలను ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని గూర్చి జోషి తన గళాన్ని వినిపించాడు ప్రాచ్యాత దేశాలలో ప్రాచుర్యం పొందిన వివిధ రకాల ఉల్లిపాయల కోసం ప్రత్యేకమైన జోన్లను సూచించాడు దేశీయ మార్కెట్లు అంతర్జాతీయ మార్కెట్ల నుండి ఇన్సులేట్ చేయవచ్చు కొరతను కూడా నివారించవచ్చు దీనివల్ల విదేశీ మారకం సంపాదించవచ్చు సోషలిజం భారత రాజ్యాంగం భారత రాజ్యాంగం లోని ప్రజల ప్రాతినిధ్యం చట్టం నుండి సోషలిజం అనే పదాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తూ 25 డిసెంబర్ లో శరత్ జోషి రాజ్యసభలో ప్రైవేటు సభ్యుల చట్టాన్ని ప్రవేశపెట్టాడు ఈరోజు శరత్ అనంతరావు జోషి గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు అందరికి సుపరిచితుడు మీ కర్నాటి

## సెప్టెంబర్ 10న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

**జేఏసీ ఛైర్మన్ ఊటు యశ్వంత్, కన్వీనర్ డా. రామారావు**




సెప్టెంబర్ 10న జరిగే చలో హైదరాబాద్ పోస్టర్ ను తెలంగాణ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి , రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో కొంగరకలాన్‌లో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా చైర్మన్ యశ్వంత్ మాట్లాడుతూ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ కార్యాచరణలో భాగంగా 10న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా ఉద్యోగస్తులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొని చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా కన్వీనర్ డాక్టర్ రామారావు మాట్లాడుతూ ఇప్పుడున్న ప్రభుత్వం అధికారము లోకి వచ్చిన 6 మాసాలలో ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయమని ప్రభుత్వాన్ని కోరారు. సెప్టెంబర్ 10న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, నాలుగవ తరగతి ఉద్యోగులు, కార్మికులు మరియు పెన్షనర్లు అందరూ ఐక్యంగా ముందుకు వచ్చి, తమ నిరసనను బలంగా వినిపిద్దామని తెలియజేసి చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు,ఉపాధ్యాయులు మరియు పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని సెప్టెంబర్ 10 లో జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యోగ నాయకులు కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కో కన్వినర్ యమ్. శ్రీను, కో చైర్మన్లు గోపాల్, రమేష్, డేవిడ్, గోపాల్ జి, శాంతి శ్రీ, వైస్ చైర్మన్లు నూతనకంటి వెంకట్, సైదమ్మ, రాకేష్, జమ కుశాల్, మల్లారెడ్డి, రంగయ్య,గోపాల్, వెంకటస్వామి, పరమేష్ , మహేష్, సంతోష్, ప్రమీల, రాణి అరుణ తదితరులు పాల్గొన్నారు. ఇట్లు, రంగారెడ్డి జిల్లా

## కిషన్ మహారాజ్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళు లర్పిస్తూ కర్నాటి మనోహర్




ఈరోజు స్వర్గస్తులు కిషన్ మహారాజ్ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం పూర్తి పేరు పండిత్ కిషన్ మహారాజ్ గారి జననము, 3 సెప్టెంబర్ 1923 మరణము , 4 మే 2008 హిందుస్థానీ శాస్త్రీయ సంగీతపు బినారస్ ఘరానా చెందిన భారతీయ తబలా వాయిద్య కారుడు జన్మస్థలము కిషన్ హరి మహారాజ్, 3 సెప్టెంబర్ 1923 కబీర్ చౌర బనారస్ యునైటెడ్ ప్రావిన్సెస్ ఆఫ్ ఆగ్రా అండ్ అవుట్ బ్రిటిష్ ఇండియా భారతదేశం మరణము, 4 మే 2008 వయసు 84 సంవత్సరములు మరణ స్థలము ఖజూరి ఉత్తరప్రదేశ్ భారతదేశం కజూరి ఉత్తరప్రదేశ్ భారతదేశం భారత్ జాతీయత భారతీయుడు వృత్తి హిందుస్తానీ శాస్త్రీయ తబలా వాయిద్య కారుడు క్రియాశీల సంవత్సరాలు 1934 నుండి 2008 వరకు తల్లిదండ్రులు హరి మహా రాజ్ తండ్రి అంబుజా దేవి తల్లి ప్రారంభ జీవితం కబీర్ చౌర బెనారస్ లోని ంశపారంపర్య సంగీత కారుల బ్రాహ్మణ కుటుంబంలో మహారాజ్ జన్మించాడు ఇతని తండ్రి హరి మహరాజ్ తల్లి అంజూర దేవి తన సొంత పిల్లలు లేని పెదనాన్న కాంతి మహారాజ్ ఇతడిని దత్తత తీసుకున్నాడు మహారాష్ట్ర తండ్రి వద్ద సంగీతం నేర్చుకోవడం ప్రారంభించాడు మహారాష్ తండ్రి మరణించినప్పుడు ఇతడి వయసు 6 సంవత్సరాలు ఆ తర్వాత కాంతి మహారాజు వద్ద ఇతని సంగీత శిక్షణ కొనసాగింది మహారాజ్ 11 సంవత్సరాల వయసులో కచేరీలను ప్రదర్శనలు ఇవ్వడం ప్రారంభించాడు సంగీతం వృత్తిని కొనసాగించడానికి 1944లో బొంబాయికి వెళ్లి మొదట్లో చాలా కష్టపడ్డాడు ఇతడు హిందీ చిత్రం బడిమా 1945లో సితార దేవికి తబలా సహకారం అందించాడు కొద్ది సంవత్సరాల లోనే కిషన్ మహారాజ్ ఫయాజ్ ఖాన్ ఓంకార్ నాథ్ ఠాగూర్ బడి గులాం అలీ ఖాన్ భీమసేన్ జోషి రవిశంకర్ అలీ అక్బర్ ఖాన్ వసంత్రాయ్ విళయతాన్ గిరిజాదేవి మొదలైన అనేక ఇతర ప్రముఖ శాస్త్రీయ సంఘ సంగీత కారులతో వేదికను పంచుకున్నాడు ప్రముఖ తబలా సోలు, వైద్య కారుడిగా ప్రసిద్ధి చెందిన మహారాజ్ శంభో మహారాజ్ సీతారా దేవి గోపికృష్ణ బిర్జు మహారాజ్ వంటి నృత్య కళాకారులకు కూడా సంగతులు ఇచ్చారు సమతా ప్రసాద్ ఇతడి మామ అల్లా రక పరమతుల్లా ఆల్ వంటి ప్రముఖ తబలా వృద్ధాసులతో కలిసి కూడా మహరాజ ప్రదర్శనలు ఇచ్చాడు కర్ణాటక మృదంగం విధులు ఫాల్ఘాట్ ఆర్ రఘుతో కలిసి ఇతను చాలా వాద్య కచేరి ప్రదర్శన ఇచ్చాడు 1965లో యునైటెడ్ కింగ్డమ్ లో జరిగిన 18 బర్గ్ ఫెస్టివల్ కామన్వెల్ థాట్స్ ఫెస్టివల్ తో సహా ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రతిష్టాత్మక కార్యక్రమాలలో మహారాజు విస్తృతంగా పర్యటించి పాల్గొన్నాడు ఇతడు యూకే యూఎస్ ఎస్ఆర్ స్విజర్లాండ్ పోలాండ్ యుగోస్లీవికియా చెకోస్లీవికియా మొదలైన దేశాలలో ప్రదర్శనలు ఇచ్చాడు ఇతడు సితార సర్వోత్తమర్ లేదా నృత్యం దేనికైనా ప్రక్క వాయిద్యం వాయించగల సామర్థ్యం కలిగి ఉండేవాడు మరణము, 3 మే 2008 రోజున వారణాసి సమీపంలోని ఖజూరీలో 84 సంవత్సరాల వయసులో మరణించినాడు వ్యక్తిగత జీవితం 1947లో మహారాజ్ అనూకలాల్ మిశ్రా మేనకోడలు వీణా దేవిని వివాహం చేసుకున్నాడు వారికి ఒక కుమారుడు పూర్వం మహారాజ్ అతడు కూడా తబలా కళాకారుడు అవార్డులు మహారాజుకు 1973లో పద్మశ్రీ అవార్డు 2002లో పద్మ విభూషణ్ పురస్కారాలపించాయి ఈరోజు కిషన్ మహారాజ్ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య పూర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు కర్నాటి

## శంభు నాథ్ సింగ్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్




ఈరోజు స్వర్గస్తులు శంభో నర్సింగ్ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 17 జూన్ 1916 రోజున మరణము, 3 సెప్టెంబర్ 1991 రోజున ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు హిందీ రచయిత కవి సామాజిక కార్యకర్త జన్మస్థలము 17 జూన్ 1916 రోజున రావత్పర్ దేవరియా జిల్లా ఉత్తరప్రదేశ్ రాష్ట్రం భారతదేశ మరణము, 3 సెప్టెంబర్ 1991 జాతీయత భారతదేశ వృత్తి స్వాతంత్ర సమరయోధుడు హిందీ రచయిత కవి జననము, విద్యాభ్యాసము శంభూనాథ్ 17 జూన్ 1916 రోజున ఉత్తరప్రదేశ్ రాష్ట్రం డీఓరియా జిల్లాలోని రావత్పర్ గ్రామంలో జన్మించినాడు హిందీలో ఎమ్మెల్యే చేసి డాక్టర్ల డిగ్రీని సంపాదించాడు కొంతకాలం మహాత్మా గాంధీ కాశీ విద్యాపీఠంలో ఉపాధ్యాయుడిగా పని చేశాడు ఆ తరువాత వారణాసి సంపూర్ణానంద సంస్కృతిక విశ్వవిద్యాలయ హిందీ విభాగ ప్రొఫెసర్ గా పనిచేసి హెడ్గా పదవీ విరమణ పొందాడు రచన రంగం శంభూనాథ్ గేయాలు నాటకాలు సాహిత్య విమర్శలు రాశాడు ఛాయవాద అనే పుస్తకానికి పునః పరిశీలన కూడా రాశాడు నిరాశ అందం కోసం కోరిక ప్రధాన ఇతివృత్తాలు గా దివలోక్ అనే కవిత సంకలనాన్ని ప్రచురించాడు తరువాత అతను తన భార్య ప్రభావతి సింగ్తో కలిసి కాశికి వెళ్లిపోయాడు కొత్తమేదో చైతన్యాన్ని చూపుతూ మానవ జీవితంలో ఆధునిక అస్థిరత రచనలతో హిందీ కవిత చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించినాడు గుర్తింపు సమాజంలోని అనగారిన అట్టడుగున ఉన్న ప్రజల కోసం పనిచేయడానికి స్థాపించిన డాక్టర్ శంభూనాథ్ సింగ్ రీసెర్చ్ ఫౌండేషన్ అనే ప్రభుత్వ ఇతర సంస్థకు ఇతని పేరు పెట్టబడింది మరణము శంభూనాథ్, 3 సెప్టెంబర్ 1991 రోజున మరణించినాడు ఈరోజు వీరి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరు కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫీచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు అందరికీ సుపరిచితుడు మీ కర్నాటి

# గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, ఘనంగా నిర్వహించాలి,

**వినాయక చవితి పండుగను పురస్కరించుకుని జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా శాంతియుతంగా, సురక్షితంగా ఉత్సవాలు నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు.**





గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గణేష్ చవితి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ డా. కె. కిరణ్మయితో కలిసి డీసీపీలు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ అధికారులు, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 14న వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమై, 24న నిమజ్జనం జరగనున్న నేపథ్యంలో మండపాల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో పాటు భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. గణేష్ శోభాయాత్ర మార్గాల్లో గుంతలు, దెబ్బతిన్న రహదారులకు ప్యాచ్‌వర్క్ చేపట్టాలని, నిమజ్జన ప్రదేశాల్లో క్రేన్లు, బారికేడింగ్, వేదికలు, మొబైల్ టాయిలెట్లు, తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్డీఓలు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, పోలీసు అధికారులు సమన్వయంతో ప్రతి ఉత్సవ కేంద్రాన్ని ముందుగానే పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. విద్యుత్ సరఫరా, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ వైర్లు, కనెక్షన్లు తదితర అంశాలను విద్యుత్ శాఖ నిపుణుల సహకారంతో తనిఖీ చేయాలని సూచించారు. ఉత్సవ మండపాలు, విగ్రహాల ఏర్పాటు ప్రదేశాలను సురక్షితంగా ఎంపిక చేసి, అవసరమైన అనుమతులు తప్పనిసరిగా పొందాలని, మండపాల నిర్మాణం పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రదేశాలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉత్సవాల సందర్భంగా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన ప్రాంతాల్లో అదనపు పోలీస్ బందోబస్తు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. మండపాల వద్ద పరిశుభ్రత, ఫాగింగ్, పారిశుద్ధ్య చర్యలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వేలాడుతున్న విద్యుత్ తీగలను సరి చేయాలని సూచించారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో వాహనాల్లో యాంత్రిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు తనిఖీలు చేపట్టాలని, నిమజ్జన మార్గాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలు, వంగిన చెట్లు తదితర ప్రమాదకర అంశాలను తొలగించాలని తెలిపారు. చెరువుల వద్ద అవసరమైన సంఖ్యలో క్రేన్లు, బారికేడింగ్, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి భక్తుల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మున్సిపల్, పోలీస్, రెవెన్యూ, విద్యుత్, వైద్య, ఆర్‌అండ్‌బీ తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు, కంట్రోల్ రూమ్, వేగవంతమైన స్పందన వ్యవస్థను ఏర్పాటు చేసి, ఎక్కడైనా సమస్య తలెత్తిన వెంటనే స్పందించేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో, ఎలాంటి ప్రమాదాలు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని కోరారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి శశిధర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, నిమజ్జన ప్రదేశాల్లో తగినన్ని క్రేన్లు, నిరంతర విద్యుత్ సరఫరా, భద్రతా ఏర్పాట్లు కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ కె.కిరణ్మయి, జిల్లా రెవెన్యూ అధికారి శారదాదేవి, మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి స్టేట్ ఎగ్జిక్యూటివ్ రవీందర్ రెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి చైర్మన్ కె.నిరంజన్, సెక్రెటరీ సాయికిరణ్ చారి, వైస్ ప్రెసిడెంట్ టి.ఆనంద్ గౌడ్, ఆర్డీఓలు శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ అధికారులు, ఆర్‌అండ్‌బీ అధికారులు, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి గారిచే జారీ చేయనైనది.

# రైతుల సంక్షేమాన్ని గాలికొదిలిన కాంగ్రెస్ ప్రభుత్వం





**మహాన్ న్యూస్ సంగారెడ్డి రిపోర్టర్ మహేందర్** ఆరు గ్యారెంటీలు.. 420 హామీల అమలులో ఘోర వైఫల్యం సంగారెడ్డిలో రైతు అవగాహన సదస్సు, వంటావార్పు కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తీవ్రస్థాయిలో ధ్వజం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు, వంటావార్పు కార్యక్రమాలను నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రైతు సంక్షేమానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమంలో భాగంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేసిన పథకాలు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ ఫ్లెక్సీ ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ .. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు రైతుబంధు, రైతు కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలిచేందుకు రైతుబీమా, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేశామని గుర్తు చేశారు. రైతు మరణిస్తే వారి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందేలా రైతుబీమా పథకాన్ని అమలు చేశామని తెలిపారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్, ఎరువులు, విత్తనాలను సకాలంలో అందించేందుకు గత ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. రైతును కేంద్రంగా చేసుకుని బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసిందని అన్నారు. 'వెయ్యి రోజుల పాలనపై సంబరాలా?' రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను సంబరంగా జరుపుకోవాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని చింత ప్రభాకర్ విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా సంబరాలు ఎలా జరుపుకుంటారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో అనేకం ఇంకా అమలుకు నోచుకోలేదన్నారు. ముఖ్యంగా రైతులకు ఇచ్చిన హామీల పరిస్థితి మరింత దారుణంగా ఉందని ఆరోపించారు. రైతులు అనేక సమస్యలతో సతమతమవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. 'రైతన్నలను ఆగం చేసిన కాంగ్రెస్' కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు కల్పించిన భరోసా, ప్రస్తుత పాలనలో కనిపించడం లేదన్నారు. "కేసీఆర్ ప్రభుత్వం రైతును కేంద్రంగా చేసుకుని పాలన సాగించింది. రైతుబంధు ద్వారా పెట్టుబడి సాయం, రైతుబీమా ద్వారా ఆపదలో ఉన్న కుటుంబాలకు భరోసా, 24 గంటల ఉచిత విద్యుత్ ద్వారా వ్యవసాయానికి అండగా నిలిచాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోకుండా వారిని ఇబ్బందులకు గురిచేస్తోంది" అని అన్నారు. ఎరువుల కోసం రైతులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. వ్యవసాయ రంగానికి అవసరమైన ఎరువులు, విత్తనాలు తదితర వనరులను సకాలంలో అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. హామీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను తక్షణమే అమలు చేయాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ డిమాండ్ చేశారు. రైతులు, ప్రజల సమస్యలను పరిష్కరించే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం ఆపదని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలు, జిల్లా కేంద్రాల్లో రైతుల సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ ఎప్పటికీ అండగా ఉంటుందని, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని చింత ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జఇజ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ శ్రీహరి, కొండల్ రెడ్డి, మనోహర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు విఠల్, మధుసూదన్ రెడ్డి, చక్రపాణి, ఆంజనేయులు, సదాశివపేట పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న, పట్టణ కార్యదర్శి వీరేశంతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్ అవార్డు ప్రధాన ఉత్సవ కార్యక్రమం( ఢిల్లీలో) పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్.

**మేడ్చల్ విలేకర్ కుర్ర రవీందర్ గౌడ్ మహాన్ న్యూస్ సెప్టెంబర్ 3.** దేశ రాజధాని ఢిల్లీలోని కాసిని లు ట్యాషాన్ క్ల చల్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అవార్డులో భాగంగా ఎమ్మెస్ స్వామినాథన్ రీసెర్చ్ మాలారేగన్ అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు... మాజీ రాజ్యసభ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేవీపీ రామచంద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తదితరులు హాజరైన వారి సమక్షంలో ఎంఎస్ స్వామినాథన్ సెర్చ్ ఫౌండేషన్ అవార్డులను ప్రతిభావంతులకు అందజేశారు ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ శాసన సభ్యులు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ గారు పాల్గొని అవార్డు గ్రహీతులకు అభినందనలు తెలిపారు వ్యవసాయ రంగం అభివృద్ధికి రైతుల సంక్షేమానికి



విశేష కృషి చేసిన మహనీయుల సేవలను గుర్తించుకోవడం వారి స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించడం ఎంతో ముఖ్యమని ఈ సందర్భమున తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు శాసనసభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద పెద్ద సంఖ్యలో కార్యకర్తలతో సహా , మహిళా క్రియాశీల నాయకులతో కలిసి పాల్గొన్నారు

# ఈరోజు మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో రెండవ రోజు పోచమ్మ తల్లి బోనాల వేడుకలో పాల్గొన్న కర్నాటి మనోహర్



ఈరోజు మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో రెండవ రోజు పోచమ్మ తల్లి బోనాల వేడుకలో పాల్గొన్న కర్నాటి మనోహర్ మరియు నిన్న జరిగినటువంటి గడికోట మైసమ్మ బోనాలు కంటే పోచమ్మ తల్లి బోనాలు చాలా వచ్చావని చెప్పడానికి సంతోషిస్తున్నాను మరియు ఈ యొక్క బోనాల కార్యక్రమంలో స్థానిక సర్పంచు మాజీ సర్పంచ్ స్వర్ణ గంటి ఆనందం మాజీ సర్పంచ్ కర్రల చంద్రయ్య మాజీ ఎంపీటీసీ పోతర్ల అంబయ్య యాదవ్ మాజీ సర్పంచ్ సీనియర్ నాయకుడు కూన యాదయ్య మరియు మాజీ సర్పంచ్ ఎంఏ షమ్మీర్ వర్ఫ్ బోర్డ్ రంగారెడ్డి జిల్లా మాజీ చైర్పర్సన్ వీరితోపాటు మాజీ ఉపసర్పంచ్ కర్రోళ్ల రాములు కర్రోల రాకేష్ మాజీ సర్పంచ్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్ మాజీ ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్ మరియు గ్రామ పెద్దలు అందరూ కూడా పాల్గొని నిన్న మరి ఈరోజు రెండు రోజులు అహర్నిశలు కృషిచేసిన మహేశ్వరం గ్రామపంచాయతీ సిబ్బందికి మరియు మహేశ్వరం సర్పంచ్ మరియు మహేశ్వరం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గారికి ధన్యవాదాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మరియు వారి యొక్క సిబ్బంది పోలీస్ యంత్రాంగం గట్టి బందోబస్తు గట్టి భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది మరియు ఈ పోలీసు శాఖలో మహిళా కానిస్టేబుల్ కూడా పాల్గొని వారు కూడా అహర్నిశలు కృషిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎలాంటి పోకిరిల మరియు గంజాయి బ్యాచ్ డ్రింకింగ్ బ్యాచ్ ఆటలు సాగకుండా నిర్వహించిన మహేశ్వరం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మరియు వారి సిబ్బందికి ఈ యొక్క బోనాలు నిర్వహించిన నిర్వాహకులకు మరియు మహేశ్వరం పోలీసు సిబ్బందికి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్ ఈరోజు మా మహేశ్వరం మహిళా తల్లులు మహిళా యువతులు యువకులు యువ రాజకీయ నాయకులు కాబోయే రాజకీయ నాయకులు అందరు పాల్గొని ఈ యొక్క పోచమ్మ తల్లి బోనాలను దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది మా మహేశ్వరం మహిళా తల్లులు రకరకాల పట్టుచీరలతో రకరకాల పట్టు వస్త్రాలతో వారు బోనమును రకరకాల బొట్లతో పసుపు కుంకుమతో వేప ఆకుల సాకాలు పెట్టి అమ్మవారి కాళ్లకు దండం పెట్టి ఇంటి ఆడపడుచులకు ఆ యొక్క సా క ల తో పాదాలు కడిగి పాదాలకు నమస్కరించి ఆ యొక్క అమ్మవారి నీటిని నెత్తిలో చల్లుకోవడం జరిగింది ఇంత మంచి బోనాల కార్యక్రమాలు ప్రతి సంవత్సరం మా మహేశ్వర నియోజకవర్గ కేంద్రంలో సుమారు 20వేల మంది వరకు పాల్గొనడం జరుగుతుంది నిన్న గడికోట మైసమ్మ బోనాలలో పాల్గొన్న మహిళ తల్లులు మరియు వారి కుటుంబ సభ్యులు నిన్నటి లెక్క ప్రకారం 25 వేల మంది వచ్చినారని అంచనా వేసిన పోలీస్ అధికారులు మరి ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులకు పోలీసు సిబ్బందికి యావత్తు మహేశ్వరంలో ఉన్నటువంటి కావలికారులకు డప్పు వాయిద్య కళాకారులకు వాయించిన మా మహేశ్వరం హరిజన యువకులకు అందరికీ కూడా అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు, బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు కర్నాటి మనోహర్ 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు అందరికీ సుపరిచితుడు మీ కర్నాటి, ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న మైనార్టీ నాయకుడు హాజీ బాబా, ఆశన్న గారి కుమార, కర్రోల రాజేష్, కర్నాటి మనోహర్, ఏం ఎ సమీర్, సందుల ఆనంద్, కటికల మహేందర్, ఒగ్గు లింగం, పోతర్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది

# శ్రీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు బైక్ ర్యాలీ శ్రీ కొలను హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో( కుత్బుల్లాపూర్ నియోజక వర్గం).



**మేడ్చల్ జిల్లా మహాన్ న్యూస్ సెప్టెంబర్ 3 విలేఖరి కుర్ర రవీందర్ గౌడ్.** కాంగ్రెస్ ప్రజా పాలనకు వెయ్యి రోజులు పూర్తి అయిన సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు 283 వ డివిజన్ డిమార్ట్ నుంచి ప్రారంభమైన భారీ బైకు రాలికి ముఖ్య గౌరవ అతిథిగా శ్రీ కొలను హనుమంత రెడ్డి పాల్గొని బైకు ర్యాలీకి స్వాగతం పలికారు ఈ ర్యాలీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో నాయకులతో కలిసి నిర్వహించారు ఈ సందర్భంగా హనుమంత రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు క్రియాశీల కాంగ్రెస్ నాయకులు బి శివకుమార్, కనుక రావు శ్రీకాంత్ గౌడ్ జయరాం జలీల్ ఖాన్ అనిమిరెడ్డి తైలం శ్రీనివాస్ కార్యం ప్రకాష్ అజార్ ముక్కు భాస్కర్ వెంకటేష్ మాధవి రాణి చిన్నమ్మ నాన్న గుప్తా లక్ష్మారెడ్డి లక్ష్మి భాగ్య పాల్గొని బైక్ ర్యాలీని విజయవంతం చేశారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551